



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబరు 7, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## మోదీ, నేను భాయీ భాయీ


- భారత్‌ను మేం చైనాకు కోల్పోలేదు
- ఒక్కరోజుకే ప్లేట్ ఫిరాయించిన ట్రంప్
- మోదీ గొప్ప ప్రధాని అంటూ కితాబు
- ఇప్పుడాయన చేస్తున్నదే నచ్చడం లేదు!
- రష్యా, చైనాతో భారత్ నెయ్యంపై ఆక్రోశం
- మారిన వైఖరిని అభినందిస్తున్నా: మోదీ
- భారత్-అమెరికాలది వ్యూహాత్మక బంధం
- అత్యంత హుందాగా స్పందించిన ప్రధాని



మిగతా 2లో

## నా జీవితం తెరిచిన పుస్తకం

- రాష్ట్ర సాధనలో నా నిబద్ధత అందరికీ తెలుసు
- కేసీఆర్‌తో హరీశ్‌రావు కీలక భేటీ
- లండన్ నుంచి రాగానే ఎర్రవల్లి ఫాంహౌసుకు
- భేటీలో పాల్గొన్న కేటీఆర్.. సుదీర్ఘ మంతనాలు
- కవిత వ్యాఖ్యలు, కాళేశ్వరం అంశంపై చర్చ
- వారం రోజులుగా కేసీఆర్‌తోనే కేటీఆర్







## కన్నుల పండువగా శోభాయాత్ర

### గంగమ్మ ఒడికి గణనాథుడు .. జన సంద్రంగా మారిన హుస్సేన్‌సాగర్ తీరం

- మధ్యాహ్నానికే 'మహాగణపతి'
- నిమజ్జనం ప్రత్యేక బస్సులు.. అదనపు ఎంఎంటీఎస్‌లు
- బాలాపూర్ పాట అదుర్స్..
- లడ్డూ రూ.35లక్షలు విదేశాల్లోనూ గణేశ్ లడ్డూలకు మహా గిరాకీ
- కెనడాలో రూ.15.1 లక్షలు పలికిన లడ్డూ ఆస్ట్రేలియాలో రూ.2.25 లక్షలకు వేలం

హైదరాబాద్: అశేష భక్తకోటి పూజలు అందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి చేరాడు. నామస్మరణ, భజనలు, కోలాటాలు, నృత్యాల మధ్య 'వెళ్లిరా.. గణేశా' అంటూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. ఎక్కడికక్కడ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. స్థానిక చెరువులు, వాగుల్లో వినాయక నిమజ్జనాలు నిర్వహించారు. హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్, ఇతర చెరువులతోపాటు 74 కృత్రిమ కొలనుల్లో నిమజ్జనం కొనసాగింది. హుస్సేన్‌సాగర్ తీరం జన సంద్రంగా మారింది. శోభాయాత్ర మార్గాల్లో భక్తుల కోసం తాగునీరు, పులిహోర, పొంగల్, పూరీలు, గుగ్గిళ్లు వంటి ప్రసాదాలు అందజేశారు. ఖైరతాబాద్ మహా గణపతిని శనివారం తెల్లవారుజామున 5.15కు వాహనం పైకి చేర్చారు. 7.41 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవగా మధ్యాహ్నం 1.45 గంటలకు నిమజ్జనం పూర్తయింది. ముందుగానే ఆ ప్రాంతంలో పూడిక తీయడంతో 70 అడుగుల భారీ విగ్రహం ఈసారి పూర్తిగా నీట మునిగింది. కాగా, ఈసారి ఖైరతాబాద్ మహాగణపతిని సుమారు 40 లక్షల మంది దర్శించుకున్నట్టు అంచనా వేస్తున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శనివారం

మిగతా 2లో

## మహేశ్ కుమార్ గౌడ్‌ను అభినందించిన రేవంత్

- రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- టీపీసీసీ చీఫ్‌గా ఏడాది పూర్తి చేసుకున్న మహేశ్ కుమార్ గౌడ్
- మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం కావాలన్న వీహెచ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు.దతెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న మహేశ్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు అభినందనలు తెలిపారు. మున్ముందు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇందుకోసం తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.



## కమీషన్ల కోసమే కాళేశ్వరం

- కమీషన్లరావు కాబట్టే పేదల ఇళ్లు కట్టలేదు
- బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం
- కవిత కొరివి దెయ్యం.. ఆ పార్టీలో చాలా దెయ్యాలున్నాయి: మంత్రి జూపల్లి
- వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటన.. హాజరైన మరో మంత్రి వాకిటి శ్రీహరి

## కవిత ఓ కొరివి దెయ్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నారని గతంలో కవితే చెప్పారన్న జూపల్లి
- ఆ దెయ్యాల్లో కవిత కూడా ఒకరని ఎద్దేవా
- బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని పాతరేశారని విమర్శ



## జిల్లాల పర్యటనకు కేటీఆర్



- 10, 11న కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో పర్యటన
- 13న గద్వాల నియోజకవర్గంలో ర్యాలీ, బహిరంగ సభ
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ఫోకస్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జిల్లాల పర్యటనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీ రామారావు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడంపైనా దృష్టి పెట్టనున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న ని యోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేలా కార్యక్రమాలను చేప ట్టనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో కొత్తగూడెం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించనున్నారు. 13న గద్వాల నియోజకవర్గంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారు. సుమారు వారం రోజులుగా ఎర్రవల్లి నివాసంలోనే ఉంటున్న కేటీఆర్.. కేసీఆర్‌తో

మిగతా 2లో



# జిల్లాల పర్యటనకు కేటీఆర్

వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తన సోదరి, ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడంతో పార్టీలో నెలకొన్న గంద రగోళానికి తెరపడిందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరుగనున్న ఎన్నికలపై కేటీఆర్ దృష్టి కేంద్రీకరించారు. దసరా పండుగ లోపు వీలైనన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు షెడ్యూలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు లక్ష్యంగా ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తల చేరికల వ్యూహానికి పదును పెడుతున్నారు. కాగా, ఈ నెల 13న గద్వాల పర్యటనలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

**ఎర్రవల్లి నివాసానికి నేతల క్యూ..**

సీనియర్ నేత హరీశ్‌రావు లక్ష్యంగా ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన నేప థ్యంలో శనివారం మధ్యాహ్నం కేసీఆర్ ఎర్రవల్లి నివాసానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. లండన్ నుంచి తిరిగివచ్చిన హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. వారంతా కేసీఆర్‌ను కూడా కలిసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌ను హరీశ్‌రావు మర్యాదపూర్వకంగానే కలిశారని, ఈ భేటీలో ఎమ్మెల్సీ కవిత అంశం ప్రస్తావనకు రాలేదని తెలిసింది.

**జిల్లాల పర్యటనకు కేటీఆర్**

10, 11న కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో పర్యటన
13న గద్వాల నియోజకవర్గంలో ర్యాలీ, బహిరంగ సభ
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ఫోకస్

# మోదీ, నేను భాయీ భాయీ

న్యూయార్క్/వాషింగ్టన్: నాలుకకు నరం లేదని, తన చిత్తం క్షణక్షణానికీ మారుతూ ఉంటుందని అమెరికా అధ్యక్షుడు మరోసారి నిరూపించారు. రష్యా, చైనాతో పాటు భారత్‌పైనా ఒంటికాలిపై లేచి ఒక్కరోజైనా గడవకుండానే షరామామూలుగా ప్లేటు ఫిరాయించారు. భారత్‌పైనా, ప్రధాని నరేంద్ర మోదీపైనా ఉన్నట్టుండి ప్రశంసల వర్షం కురిపించారు. "భారత్‌తో అమెరికాకు 'ప్రత్యేక బంధ'ముంది. ముఖ్యంగా మోదీ ఓ అద్భుతమైన ప్రధాని. ఓ గొప్ప వ్యక్తి కూడా. ఆయనతో నాకు గొప్ప స్నేహ బంధముంది. అదెప్పటికీ కొనసాగుతుంది కూడా" అని శుక్రవారం (అమెరికా కాలమానం ప్ర కారం) వైట్‌హౌస్ ఓవల్ ఆఫీసులో మీడియా భేటీ సందర్భంగా మీడియా ప్రశ్నలకు బదులుగా చెప్పుకొచ్చారు. మోదీ కూడా అందుకు అత్యంత హుందాగా స్పందించారు. "అమెరికా అధ్యక్షుని తాలూకు ఈ మారిన వైఖరిని ఎంతగానో అభినందిస్తున్నా. భారత%-%అమెరికా భాగస్వామ్యంపై ఆయన సానుకూల వ్యాఖ్యలు, రెండు దేశాల ప్రత్యేక బంధాన్ని అభినందించిన తీరు ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. ట్రంప్ మీడియా భేటీ తర్వాత కొద్ది గంటలకే ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు. భారత్, అమెరికాలది అత్యంత సానుకూల, ప్రగతి శీల, సమగ్ర వ్యూహాత్మక అంతర్జాతీయ భాగస్వా మ్యం అంటూ కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. జూన్ 17 నాటి ఫోన్ సంభాషణల అనంతరం ట్రంప్, మోదీ పరస్పరం స్పందించడం ఇదే తొలిసారి. ప్రతీకార సుంకాల కారణంగా దిగజారిన ద్వైపాక్షిక బంధాల పునరుద్ధరణకు అమెరికా, భారత్ సంసిద్ధతకు ఇది నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు. భారత్, రష్యాలను దుష్ట చైనాకు కోల్పోయామంటూ సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్‌సోషల్'లో ట్రంప్ ఘాటుగా పోస్టు పెట్టడం తెలిసిందే. ఆ మూడింటి దోస్తీ సుదీర్ఘంగా వర్ధిల్లాలంటూ వ్యంగ్యోక్తులు కూడా విసిరారు. 'యుద్ధమా, శాంతా అమెరికాయే తేల్చుకోవా'లన్న చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ హెచ్చరికలకు స్పందనగా ట్రంప్ పెట్టిన ఆ పోస్టు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఆయన ఒంటెత్తు పోకడల కారణంగా అమెరికాతో భారత సంబంధాలు గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా దిగజారిపోవడం తెలిసిందే. వాటిని పూర్తిస్థాయిలో చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉన్నారా అంటూ ట్రంప్‌ను విలేకరులు ప్రశ్నించారు. అందుకాయన రకరకాలుగా స్పందించారు. "ఇరుదేశాల సంబంధాల విషయంలో ఆందోళన పడాల్సిందేమీ లేదు. ఏదో, అప్పుడప్పుడూ అలా జరుగుతూ ఉంటుంది' అంటూ తేలిగ్గా కొట్టిపారేశారు. "మోదీతో నేను చాలా చనువుగా ఉంటా తెలుసా! ఆయన చాలా గొప్ప వ్యక్తి. రెండు నెలల క్రితమే అమెరికాలో పర్యటించారు కదా!" అంటూ ప్రధానిపై మరోసారి పొగడ్తలు కురిపించారు. "ఆ సందర్భంగా మేమిద్దరం కలిసి రోజ్ గార్డెన్‌లో వ్యాహ్యాళికి వెళ్లాం. అక్కడి గడ్డి చెప్పలేనంత తడిగా ఉంది. మీడియా కాన్ఫరెన్స్‌కు అస్సలు సరైన ప్రదేశం కాదది. అలాంటి చోట ప్రెస్‌మీట్ పెట్టడం నాకదే చివరిసారి" అని చెప్పుకున్నారు. అంతలోకే, 'మోదీ ప్రస్తుతం చేస్తున్న పనే నాకస్సలు నచ్చడం లేదు' అంటూ రష్యా, చైనాలతో భారత మైత్రిపై తన ఆగ్రహాన్ని మరోసారి బయటపెట్టుకున్నారు. 'అయినా సరే, భారత్‌తో అమెరికాకు అత్యంత ప్రత్యేక బంధముంది' అంటూ చిరునవ్వులు చిందించారు. "అంతలోకే, రష్యా నుంచి భారత్ అంతంత భారీగా చమురు కొనేస్తుండటం నాకస్సలు నచ్చడం లేదు. ఇది నన్నెంతో నిరాశకు గురి చేస్తోంది" అంటూ మళ్లీ అక్కసు వెళ్లగక్కారు. "ఈ విషయం వాళ్లు తెలుసుకోవాలి. అందుకేగా భారత్‌పై అతి భారీగా 50 శాతం సుంకాలు విధించా!" అని చెప్పుకొచ్చారు.

# కవిత ఓ కొరివి దెయ్యం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. ఆమెను ఓ 'కొరివి దెయ్యం' అంటూ అభివర్ణిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చుట్టూ దెయ్యాలు చేరాయని కవితే అన్నారని గుర్తుచేస్తూ, ఆ దెయ్యాల్లో ఆమె కూడా ఒకరని ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరితో పాటు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జూపల్లి, కవితను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని స్వయంగా కవితే చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. "నేను మంత్రి పదవి ఆశించి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదు. కానీ ఆ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా పాతరవేసింది" అని విమర్శించారు. కవిత ఇప్పుడు కొన్ని విష యాలు దాచిపెడుతూ, మరికొన్ని మూసిపెడుతూ మాట్లాడుతున్నారని, పూర్తి నిజాలు బయటపెట్టడం లేదని ఆయన ఆరోపించారు.

# 10న రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రధాని భేటీ

హైదరాబాద్: ఈ నెల 10, 11 తేదీల్లో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ముఖ్యనేతలతో ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం కానున్నారు. తెలంగాణలో బీజేపీ 'యాక్షన్ ప్లాన్'ను ఖరారు చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ భేటీకి ముందే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు శని, ఆదివారాల్లో నడ్డా ఆధ్వర్యంలో రాష్ట్ర ఎంపీలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ వరుస భేటీలతో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లకే పరిమితమైనా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా 8 సీట్లు గెలుచుకోవడం, అనంతరం 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని గెలుచుకోవడంతో రాష్ట్రంలో పార్టీకి ఆదరణ పెరుగుతోందని బీజేపీ అగ్ర నాయకత్వం భావిస్తోంది. వచ్చే



అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, కార్యవర్గ కూర్పుపై సందిగ్ధత, అసంతృప్తులు, సమన్వయ లేమి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వమే సీబీఐ విచారణ కోరటంతో దీనిని అవకాశంగా మార్చుకోవాలని ఇప్పటికే ముఖ్య నేతలు ఉద్బోధ చేసినట్టు సమాచారం. అంతర్గత, బహిర్గత సమస్యలతో బీఆర్ఎస్ బలహీనపడటంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ఇదే మంచి తరుణమని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాలని భావిస్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని రాష్ట్ర పార్టీకి నాయకత్వం నిర్దేశించినట్టు సమాచారం. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి మరింత మందిని చేర్చుకునే పనిని వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆపరేషన్ ఆకర్‌ష్‌కు మరింత పదును పెడుతున్నట్లు సమాచారం.

# కన్నుల పండువగా శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం వరకు 2.54 లక్షల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని జీహెచ్ఎంసీ ప్రకటించింది. కనీసం 1.5 అడుగుల కన్నా పెద్ద విగ్రహాలను లెక్కించామని తెలిపింది. మూడు అడుగులలోపు విగ్రహాలు 92 వేలకుపైగా ఉండగా, అంతకాన్న పెద్దవి 1.62 లక్షలకుపైగా ఉన్నాయని వెల్లడించింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం సందర్భంగా హుస్సేన్‌సాగర్, పరిసర ప్రాంతాలకు వచ్చే భక్తుల కోసం 600 బస్సులు, రైల్వేశాఅదనపు ఎంఎంటీఎస్ సర్వీసులు నడిపాయి. అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రోరైల్ సర్వీసులను కొనసాగించారు. శోభాయాత్రల మార్గంలో ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించేందుకు సుమారు 15 వేల మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తించారు. సుమారు 30వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వినాయక నిమజ్జనాన్ని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి ఆయన పరిశీలించారు. గట్టి భద్రతా ఏర్పాట్లు చేశామని, డ్రోన్లతో పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు. ఇక మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, డీజీపీ జితేందర్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేక హెలికాప్టర్‌లో గణేశ శోభాయాత్రలను, నిమజ్జనాన్ని పరిశీలించారు.

**శంభు కుమారా.. లంబో 'ధరా'**

శనివారం నిమజ్జనానికి ముందు చాలా చోట్ల వినాయక మంటపాల్లో లడ్డూ ప్రసాదం వేలం పోటాపోటీగా




సాగింది. ప్రఖ్యాత బాలాపూర్ గణేశుడి లడ్డూ ప్రసాదాన్ని (21 కిలోలు) కర్మాన్‌ఘాట్ బీజేపీ నేత లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. మరోవైపు గణేశుడి లడ్డూ వేలం సంప్రదాయం విదేశాలకూ చేరింది. కెనడాలోని స్కార్‌బరో తెలుగు అసోసియేషన్ గణేశుడి 10 కేజీల లడ్డూను కొందరు స్నేహితులు కలసి రూ.15.1 లక్షల (18,116 కెనడా డాలర్లు) రూపాయలకు కొంతమంది స్నేహితులు కలసి దక్కించుకున్నారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో తెలుగు సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూను సినీ పంపిణీదారు మోహన్ కమ్మ రూ.2.55 లక్షలు (4,694 ఆస్ట్రేలియన్ డాలర్ల)కు సొంతం చేసుకున్నారు. బ్యాంకాక్‌లో థాయ్‌లాండ్ తెలుగు సంఘం ప్రతినిధుల వినాయకుడి లడ్డూను సంఘం సభ్యుడు రుద్రారం రవి రూ.48 వేలకు (21,000 థాయ్‌భాత్) పొందారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు

నందిగామ: 'గత పాలకులకు పేదవాడి ఆ త్మగౌరవం పట్టలేదు. కమీషన్లు రావనే వారికి ఇళ్లు కట్టివ్వలేదు. అదే కమీషన్లు వస్తాయనే దురాశతో రూ.లక్షల కోట్ల తో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. ప్రజాధనాన్ని అడ్డంగా దోచుకున్నారు.'అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అ న్నారు. శనివారం ఆయన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉమ్మడి పాలమూరులోని వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండల కేంద్రంలో, రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. గద్వాల జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రారంభించి పట్టాలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయా సభల్లో పొంగులేటి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 3,500 చొప్పు న ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. రేవంత్ సర్కార్ పేదోడి ప్రభు త్వమని.. వారి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగు తున్నట్లు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రాన్ని అప్పగించినా.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో ఏ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి గుర్తు చేశారు. ప్రతి సోమవారం దశల వారీగా నిర్మించిన మేరకు ఇళ్లకు నిధులు విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో ఫౌండేషన్ కట్టనివి కొన్ని ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని.. ఈ మేరకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో రెండో దశలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వారి పేరు చేర్చేలా సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత చెప్ప డం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఆమెనే కొరి వి దెయ్యంఅని.. ఇంకా బీఆర్ఎస్‌లో చాలా దెయ్యా లు ఉన్నా యని విమర్శించారు. ఆయా కార్యక్రమా ల్లో ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్లు పాల్గొన్నారు. అప్పారెడ్డిగూడలో జరిగిన కార్యక్రమం లో స్థానిక వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో డబుల్ ఇళ్లను ప్రారంభించి పట్టాలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయా సభల్లో పొంగులేటి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు.

# నా జీవితం తెరిచిన పుస్తకం

మర్కుక్,:ఎమ్మెల్సీ కవిత తనపై చేసిన వ్యాఖ్యలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రజల ముందు ఒక తెరచిన పుస్తకం వంటిదని, రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని పేర్కొన్నారు. కవిత తనపై ఆరోపణలు చేసిన సమయంలో లండన్ పర్యటనలో ఉన్న హరీశ్‌రావు.. శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. కవిత చేసిన ఆరోపణలపైనా స్పందించారు. "గత కొంతకాలంగా మా పార్టీపై, నాపై కొందరు నాయకులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలనే వారు (కవిత) కూడా చేశారు. ఆ వ్యాఖ్యలను వారు ఎందుకు చేశారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా" అని హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువులు దొరక్క రైతులు గోస పడుతున్నారని, మరోవైపు వరద ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ దశాబ్ద కాలంలో ఎంతో కష్టపడి నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుంటామని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు శనివారం బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఆయనతోపాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. లండన్ పర్యటన ముగించుకొని శనివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన హరీశ్‌రావు.. వెంటనే ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసకు వెళ్లారు. అక్కడే ఉన్న కేటీఆర్‌తో కలిసి కేసీఆర్ వద్దకు వెళ్లగా.. వీరితో ఫాంహౌస్ పై అంతస్తులో అధినేత సమావేశమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా కవిత చేసిన వ్యాఖ్యలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.



అంతేకాకుండా కాళేశ్వరం అంశంలో వ్యవహరించాల్సిన తీరు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎలా ఇరకాటంలో పెట్టాలన్న దానిపైనా సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలిసింది. వీరి మధ్య చర్చ జరుగుతున్న సమయంలో ఎవరినీ లోపలికి రానివ్వలేదని, సాయంత్రం వరకు హరీశ్‌రావు ఫాంహౌసలోనే ఉన్నారని సమాచారం. కాగా, హరీశ్‌రావు, కేటీఆర్‌తో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఫొటోలు దిగి తమ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసుకున్నారు. కవిత సస్పెన్షన్ అనంతరం పార్టీకి వీరిద్దరే కీలకమన్నదే సదరు పోస్టుల సారాంశమని చెబుతున్నారు. ఇదిలా ఉండగా కేటీఆర్ వారం రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌసలోనే మకాం వేశారు. ఇక్కడే ఉంటూ పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. శనివారం ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఫాంహౌస్‌కు వచ్చారు.

# లాలాపేట శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాదుడిని దర్శించుకున్న శ్రీరాం శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 6.... లాలాపేట్ శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ లాలాపేట్ భారత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.





# గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీలో ని గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను పులి సమ్మయ్య 2,01,000/- రెండు లక్షల ఒక్క వెయ్యి రూపాయ లకు దక్కించుకోగా రెండవ లడ్డూ ఫోటో స్టూడియో అధినేత గణేష్ యాదవ్ 80116/- రూపాయల ల కు ఏనుభాయ్ వేయులు నూట పాదాహరు రూపాయల ల కు దక్కించుకున్నారు. . ఈ సందర్భంగా గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 148 వ అన్నదాన కార్యక్రమం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద (భోజన) కార్యక్రమం శనివారం తో 148 వ వారం పూర్తి అయింది. శనివారం చేపట్టిన 148 అన్న దాన కార్యక్రమంలో సుమారు 1800 మంది పాల్గొన్నట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఫౌండేషన్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. అన్న దాన కార్యక్రమంలో భాగంగా 2 వేల మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండ భోజనం అందుకోవడం జరిగిందని అన్నారు. ఉచిత భోజనం అందజే యడం పట్ల కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నరని, కోంతమంది కూలిలు మాట్లాడుతు తాము రోజంతా కష్టపడితేగాని పూట గడవదని కానీ ప్రతి వారం కొండ విజయ్ కుమార్ సారు భోజనం అందజేయడం గోప్ప ఉరట అని, భావోద్వేగంతో చెప్పరు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాలలో హెూప్ పౌండేషన్ ఒక ఆశ ను నింపిందని అన్నారు.



# హనుమాన్ యూత్ గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన. పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి

వార్తమిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 06 : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 35వ డివిజన్ బాలాపూర్ చౌరస్తా ప్రశాంతినగర్ శ్రీ హనుమాన్ యూత్ గణనాధుని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సబితఇంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు వర్షాలు వచ్చినా ప్రశాంతి నగర్ అంతా వరదనీటిలో మునిగి ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారని ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకుండా సమస్యను పరిష్కరించామని ప్రజలందరూ కూడా చాలా ప్రశాంతంగా ఉన్నారని గుర్తు చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మాజీ ఎంపీటీసీ జటావత్ శీను నాయక్ బిఆర్ఎస్ పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి జిల్లాలగూడ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ మాదారి రమేష్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వీరు రెడ్డి స్థానిక కార్పొరేటర్ సౌందర్య విజయ హనుమాన్ యూత్ కుటుంబ సభ్యులు రాకేష్ గౌడ్. కర్ణాకర్ .నవీన్. కిషన్ చారి .శివ .దీపక్ సాయి. నాని. లక్ష్మణ్. రాము. ప్రదీప్. అనిల్. శ్రీకాంత్ .నరేష్. కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# దేశప్రజలకు దీపావళి కానుకగా జీఎస్టీ సంస్కరణలు....

## హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న జీఎస్టీ సంస్కరణలకు కృతజ్ఞతగా , హఫీజ్ పేట్ డివిజన్, మదీనా గూడ విలేజ్ చౌరస్తాలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ .... నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు , వ్యవసాయ ఉత్పత్తుల పైన పన్ను 18%, 12% నుంచి, 5%, మరియు జీవిత , ఆరోగ్య బీమా ప్రీమియంపై0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు. ప్రపంచ దేశాల్లో నిత్యావసర వస్తువులు గగనాన్ని అంటుతున్నా.. పన్ను భారంతో తమ ప్రజల వెన్ను విరుస్తున్నా.. భారతదేశ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో %+౹ూ% ని తగ్గించినందుకు ,అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ కి , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ కి , హఫీజ్ పేట్ డివిజన్ ప్రజలు మరియు బిజెపి తరఫున కృతజ్ఞతలు తెలుపుతూన్నము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్ , బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు , బీజేపీ నాయకులు సురేష్ , పాలెం శ్రీనివాస్ , నరసింహ యాదవ్ , కుమార్ యాదవ్ , మహిళా నాయకురాలు పావని , బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి , రామ్ రెడ్డి , మహేష్ గౌడ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# టీం శివాలయం యూత్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

కొండాపూర్ వార్త మిర్రర్ : ఓల్డ్ హాఫిజ్ పేట్ శివాలయం టీం శివాలయం యూత్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను కరెంట్ రాజు 1,57,000/- రూపాయ లకు దక్కించుకోగా రెండవ లడ్డూ ఈర్ల అభిలాష్ 1,45,000/- రూపాయల లకు దక్కించుకున్నారు. .ఈ సందర్భంగా టీం శివాలయం యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.



# శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మోహన మురళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు శ్రీమతి తిరునగరి లలిత శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఉమా శంకర్ మరియు శ్రీమతి ప్రీతి ఆనంద రావు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



# మూడు లక్షల కు పలికిన శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయ కమిటీ లడ్డు....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నీ నానక్రమ్ గూడ కాలనీ లో ని శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవాలయం కమిటీ, సింగ దాసరి కుటుంబీకుల ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడు నవరాత్రుల సందర్భంగా గణపతి లడ్డు వేలంపాట నిర్వహించారు . ఈ లడ్డు వేలం పాటలో మల్కారం విజయ్ కుమార్ 3,00,000/- మూడు లక్షల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ లడ్డూ వేలం పాటలో గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడు తమ భక్తులను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ ఉంటారని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఆ ఈశ్వర తనయుడు కు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించి ప్రతిసారి కంటే ఈ సంవత్సరం ఇంకా మెరుగైన ఉత్సవాలు చేశారని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆ విగ్నేశ్వరుడు అందరినీ చల్లగా చూస్తున్నాడని ఈ సంవత్సరం కంటే మెరుగ్గా వచ్చే సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు.



# గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న..సబితా ఇంద్రారెడ్డి

వార్తమిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 06 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్ర పరిధిలోని మహేశ్వరం, సిరిగిరిపురం, కల్వకోల్, గ్రామాలలో వినాయక నిమర్జన కార్యక్రమాలతో పాటు మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలూలో ఏర్పాటుచేసిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి వినాయక మండపాల అధ్యక్షులు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు దళితులు తదితరులు పాల్గొన్నారు



# జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ... డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ పోరాట యోధుడు, యువజన సంఘాల రూపకర్త. అనేక పోరాటాలు సేవ కార్యక్రమాలు చేపట్టిన ఓ మహోన్నత వ్యక్తి జిట్ట బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసిన ఆయన టిఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ అనుబంధ యువజన సంఘానికి రాష్ట్రఅధ్యక్షుడిగా పనిచేసి భువనగిరి ప్రాంతాన్ని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడని అన్నారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవ అనే పదానికి నిదర్శనంగా నిలిచాడని జిట్ట బాలకృష్ణారెడ్డిని కొనియాడారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





# శ్రీ గణేష్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో ని శ్రీ గణేష్ గల్లీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను గుంజే పల్లి మునెందర్ 30000/- ల కు దక్కించుకున్నారు. రెండవ లడ్డూ సోమవార్పు నాగరాజు 40,000/-ల కు దక్కించుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు నిర్వహించిన లక్కీ డ్రా లో లడ్డును అల్లిమెళ్ల ప్రశాంత్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ గల్లీ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.



## మహేష్ కుమార్ గౌడ్ ని

## మర్యాదపూర్వకంగా కలసిన.. చాకలి యాదయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 06 : పటిష్టమైన నాయకత్వంతో అకుంఠిత దీక్షాదక్షతలతో మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య శనివారం వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ కిహృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

## ఎఫ్సీఐ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు

## చేసిన గణనాథుని లడ్డూని 3.42 లక్షలకు వేలం పాటలో

## దక్కించుకున్న విజయసేనారెడ్డి ఏళ్ల శ్రీ దంపతులు



ఎల్బీనగర్, 6 సెప్టెంబర్: గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి నవరాత్రులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటను నిర్వహించారు . పోటా పోటీగా జరిగిన లడ్డు వేలం పాటలో గణనాధుని లడ్డును మూడు లక్షల 42 వేలకు విజయ సేనా రెడ్డి ఏళ్ల శ్రీ దంపతులు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుడి లడ్డను కైవసం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఘనంగా నవరాత్రులు పూర్తి చేసుకొని స్వామివారికి శోభాయాత్రలో పాల్గొన్న ప్రతి కమిటీ సభ్యులకు భక్తులకు, మహిళలకు ఎఫ్సీఐ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారావు, ఉపాధ్యక్షులు రాజు యాదవ్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిమజ్జనం మహోత్సవ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ ప్రెసిడెంట్ ఆది నర్సింహారావు, ఉపాధ్యక్షులు రాజు యాదవ్, జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పల్లె వాణి గౌడ్, కార్యదర్శిగా వడ్డేపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా జక్కా అనురాధ రెడ్డి, యాది రెడ్డి, డాక్టర్ కృష్ణారావు, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




### బాలాపూర్ లడ్డు వేలంపాట, శోభ యాత్రలో సబితా ఇంద్రారెడ్డి...

### సాగర తీరానికి బయలుదేరిన బాలాపూర్ గణేష్ ..

### -35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 06 : మహేశ్వరం నియోజకవర్గము పరిధి లో ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ లడ్డు వేలం కార్యక్రమానికి నిమజ్జన శోభాయాత్ర మహోత్సవములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ గ్రామంలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకుంటున్న తరుణంలో భక్తులు కరతాళ ధ్వనులతోమధ్య జై జై గణేశా బై బై గణేశా అనే నినాదంతో బాలాపూర్ మారుమోగిపోయింది. బాలాపూర్ గణేష్ శోభాయాత్ర సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బాలాపూర్ ఉత్సవ కమిటీ వినాయక ఉత్సవాలనుఅంగరంగ వైభవంగా ఏర్పాటుచేసి తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలును వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ అనిత రెడ్డి హరినాథ్ రెడ్డిబిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్

## విఘ్నేశ్వరుని లడ్డు వేలం 1,77,000 /-రూపాయలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ హార్జిన్ భాస్తి లో నిఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ నుగుంజే పల్లి మునెందర్ 1,77,000/- ల కు ఈరన్ కృష్ణ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# ఘనంగా సౌదీ అరేబియాలో తెలుగు భాష,ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 6 : సౌదీ అరేబియాలోని తెలుగు ప్రవాస భారతీయులు రియాద్ నగరంలో ప్రతి సంవత్సరం సాటా అసోసియేషన్ ఆధ్వర్యంలో సక్సెస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాటా అసోసియేషన్ వ్యవస్థాపకులు మల్లేష్, సక్సెస్ ఇంటర్నేషనల్ స్కూల్ యజమానులు డాక్టర్ మాసూద్, రియాద్ మరియు సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ...... సౌదీ అరబియాలో ఉండి మన తెలుగు వారందరం కలిసి తెలుగు భాష దినోత్సవం, గురుపూజోత్సవం రెండు పవిత్రమైన వేడుకలను ఒకేసారి ఒకే వేదికపై జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29న నిర్వహించబడుతుందని, సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యేలా వాడుక భాషను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప తెలుగు రచయిత, భాషావేత్త గిడుగు వెంకటరాంమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం అనాదిగా వస్తుందన్నారు."భాష ఒక జాతి ప్రాణం" అని గురజాడ అన్నట్లుగా భాష లేకుండా మన ఆత్మతత్వం ఉండదని, తెలుగు భాష మనకు గర్వకారణమని, ఈ భాషలో వేమన శతకాలు తాత్వికతను నేర్పాయని, తెనాలి రామకృష్ణుడు వినోదాన్ని పంచారని, ఈ మహత్తరమైన సంపద అంతా మన తెలుగు భాషలోనే పుట్టి వికసించిందని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన "దేశభాషలందు తెలుగు లెస్స" అన్న వాక్యం యాదృచ్ఛికం కాదని, అది తెలుగు సాహిత్య ఔన్నత్యానికి నిలువెత్తు నిదర్శనమని, భాష మనకు భావప్రకాశం ఇస్తే, గురువులు మనకు మార్గదర్శనం చేస్తారని అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా మనం భారతదేశపు మహామనిషి, ఉపాధ్యాయశ్రేష్ఠుడు, భారత2వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను జ్ఞాపకం చేసుకుంటామని,"మనమేమి ఆలోచించాలో చెప్పే వారు గురువులు కాదు, మనం స్వయంగా ఆలోచించేలా చేసే వారే నిజమైన గురువులు"అని ఆయన ఉద్ఘటించారని తెలిపారు. ఇది ఎంత గొప్ప ఆలోచనో మనం గ్రహించాలని, గురువు అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు, జీవితానికి దారి చూపే శిల్పి అని, గురువుల ఆశీస్సులు లేకుండా మన జీవితం వెలుగులు చూడదని, విద్యతో మనిషి విలువ పెరుగుతుందని, భాషతో మనిషి వ్యక్తిత్వం మెరుగవుతుందని అన్నారు. ఈ రెండు మనకు లభించే దివ్యమైన సంపదలని, తెలుగు భాషను ప్రేమిద్దాం, పరిరక్షిద్దాం-మన గురువుల పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉండి, వారి బోధనలను జీవనంలో అమలు చేసుకుందామని,"గురువు లేకుండా గమ్యం లేదు-భాష లేకుండా భావం లేదు"ఈ రెండు వాక్యాలు మనకు జీవన సత్యాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష పై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు, చిన్నారులు, పెద్దలు వివిధ పాటలపై చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం రియాద్ నగరంలో 10 సంవత్సరాలకు పైబడి విద్యా సేవలు అందించిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియాలోని యాంబు అధ్యక్షులు కాశీరాజు, జెడ్డా అధ్యక్షులు అంజాద్, ఈస్టన్ రీజియన్ అధ్యక్షులు తేజ, టాసా ఫౌండర్ స్వామి, రియాద్ కోర్ టీం సభ్యులు, శర్వాణి విద్యాధరణి, కోకిల లోకేష్, ప్రీతి, మహమ్మద్ నూరుద్దీన్, సింగు నరేష్, శహబాజ్ అహ్మద్, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిథున్ సురేష్, ముదిగొండ శంకర్, వీరవల్లి యోగేశ్వర రావు, మురళీ క్రిష్ణ బూసి, నయీమ్, అయాజ్, ముజామిలుద్దీన్, అబ్దుల్ గఫ్ఫార్, ఇలియాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# టీవీ 5 పాత్రికేయుడు భాస్కర్ గుండెపోటుతో మృతి

### ఎంపీ, ఎంఎల్ఏ, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖులు, జర్నలిస్టుల సంతాపం

### భాస్కర్ కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

### అంత్యక్రియలకు భారీగా జనం





మిర్యాలగూడ సెప్టెంబర్ 6:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ డివిజన్ టీవీ 5 రిపోర్టర్, సిటీ కేబుల్ న్యూస్ రీడర్ సీనియర్ జర్నలిస్టు దండ భాస్కర్ (52) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సుదీర్ఘ కాలం జర్నలిస్ట్ వృత్తిలో ఉంటూ సేవలు అందించారు. మృతునికి భార్య సునంద, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భాస్కర్ మృతి వార్త పట్టణంలో వ్యాపించడంతో విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల మిర్యాలగూడ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యినట్టు తెలిపారు. భారీగా జనం ఆయన అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. మరణించి మరొకరికి చూపు కల్పించాలనే లక్ష్యంతో భాస్కర్ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. లయన్స్ క్లబ్ డైమండ్ నేత్ర నిధి ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. మరణించిన తర్వాత కూడా భాస్కర్ కండ్లు మరొకరికి ఉపయోగపడాలని దానం చేశారు. నేత్రనిధి నిర్వాహకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. డాక్టర్ జె.రాజు ముక్కపాటి వెంకటేశ్వరరావు ఉన్నారు.విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు, జర్నలిస్టు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి భాస్కర్ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఫోన్లో సంతాప తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ భాస్కర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం చేశారు. ఇద్దరు కూతుళ్ళ చదువుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 10వేలు, దామరచర్ల మాజీ జెడ్పిటిసి హాతీరామ్నాయక్ 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, బీఎస్పీ నాయకులు డా. జె.రాజు, ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మువ్వా రామారావు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు, టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు అంబటి నాగయ్య, హరి, శర్మ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, మర్రి ఎలియాస్, పాతూరి శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, ఖమ్మంపాటి శంకర్, సైదా నాయక్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం, బిఆర్ఎస్ నాయకులు పూనాటి లక్ష్మీనారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాదినేని శ్రీనివాసరావు, షోయబ్, తిరందాసు విష్ణు, గణేష్, సుధీర్ కుమార్, బంజారా ఉద్యోగుల సంఘం కన్వీనర్ దశరథ నాయక్, జర్నలిస్టులు సంతాపం ప్రకటించారు.

# అరుదైన ఘనత సాధించిన రాకంచెర్ల భజన బృందం సర్టిఫికెట్ల ప్రధానం



నవాబ్ పెట్ సెప్టెంబర్ 06 వార్త మిర్రర్:మాదిరెడ్డిపల్లి రాకంచెర్ల భజన బృందం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం పురస్కరించుకొని ఢిల్లీలో భక్తి గీత అలపనతో భజన చేయడానికి కల్పించిన జి,ఎం,కే ఫౌండేషన్ చైర్మన్ మణికంఠ కి ప్రత్యేక కృతజ్ఞతలు అలాగే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లోగో తో సర్టిఫికెట్ ఇచ్చి సన్మానం చేసి ప్రతి ఒక్క భజన కళాకారునికి సన్మానించడం జరిగింది వారికి ప్రత్యేక కృతజ్ఞతలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రోగ్రాంతో ఆంధ్ర తెలంగాణ భవన్లో ఢిల్లీలో ప్రోగ్రాం చేయడం జరిగింది మరియు జిఎంకే ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ ఆంధ్ర తెలంగాణ భవన్ లో చేయడం జరిగింది. దీని గాను పైనే సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఎండి డాక్టర్ పామిడి నవీన్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు మాదిరెడ్డిపల్లి భజన మండలి తెలిపారు కార్యక్రమంలో భాగంగా మాదిరెడ్డిపల్లి భజన మండలి సభ్యులు చక్కగా కళలను అభినయించి తెలుగు వారు ఎందులో తక్కువ కాదు అని మరో సారి రుజువు చేశారు ఎల్లవేళలా మణికంఠ గారి ప్రోత్సాహం ఉంటే ఇంకా ఎన్నో ప్రదర్శనలు ఇవ్వడానికి రెడీగా ఉన్నాము అని భజన మండలి సభ్యులు తెలిపారు అద్భుత ప్రదర్శన ఇచ్చినందుకుగాను వారికి అవార్డ్స్ రివార్డ్స్ ఇచ్చి సత్కరించడం జరిగింది అదేవిధంగా గురు బ్రహ్మోత్సవం సర్టిఫికెట్స్ ఉపాధ్యాయలు యాదయ్య కమ్మరి సుధాకర్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది

# కాంగ్రెస్ సర్కారు పై ప్రజల్లో అయోమయం..అటకెక్కిన ఆరు గ్యారెంటీ హామీలు

### ఆరు గ్యారెంటీల అమలు కై నిరాహార దీక్ష

### దీక్షన విరవింపజేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం రేవల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన నేటికి అమలు కాకపోవడంతో గ్రామంలో నిరాహార దీక్ష బిజెపి నాయకులు చేపట్టడం జరిగింది. ఈ నిరాహార దీక్షను విరమింప చేయడానికి బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షా విరవింప చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఆరు గ్యారెంటీలు మాత్రం నేటికీ అమలు కాలేదని,గ్రామాల అభివృద్ధి జరగడంలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. మాదారం నుండి రేవల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేయాలని, సరైన బస్సు సౌకర్యాలు లేవని ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, కార్యదర్శి పరుశరాం,భూత్ అధ్యక్షులు అశోక్, మహిళా అధ్యక్షురాలు బొబ్బిలి సునీత, భద్రయ్య, అర్జున్ రెడ్డి, మల్లేష్,రమేష్, సాయిలు, దినేష్,నరసింహ, సంజీవరెడ్డి, చంద్ర య్య ,బాల మైసయ్య,రేణుక,చంద్రమ్మ, శ్రీకాంత్,లక్ష్మమ్మ ,నాగదేవి, తదితరులు పాల్గొన్నారు.




## డిల్లీలో తెలుగువారి సత్తా చాటిన జిఎంకే ఫౌండేషన్ చైర్మన్ మణికంఠ కు డాక్టరేట్ ప్రధానం

నవాబ్ పెట్ సెప్టెంబర్ 06 వార్త మిర్రర్:

మండల పరిధిలోని మాదిరెడ్డి పల్లి గ్రామ ముద్దు బిడ్డ హైదరాబాద్ వాస్తవ్యులు జిఎంకే ఫౌండేషన్ చైర్మన్ స్కోరేట్స్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ (ఐటి)కి ఆయన చేసిన సేవలకు గాను మణికంఠకు రెండు అరుదైన అవార్డులను న్యూ డిల్లీలో ఇంటర్నేషనల్ సోషల్ మెంటర్ అవార్డ్ మరియు హానర్ డాక్టరేట్ అవార్డ్ అందుకోవడం జరిగింది సుదీర్ఘ పోరాటంలో ఈ అవార్డులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది ఆయన అన్నారు మరుగున పడిన కళలకు వెలుగులోకి తెచ్చి డిల్లీ స్థాయిలో ఆలాపన చేస్తూ తెలుగువారి కీర్తిని మన రాజధాని లో ఎగురవేశారు ఇలాంటి ప్రోత్సాహం ఉంటే ఎందాకైనా వెళ్ళి కళలకు జీవం పోస్తాం అని భజన మండలి మరియు గ్రామ పెద్దలు కొనియాడుతూ అభినందించారు



## రాయికల్ పట్టణం అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే నివాసంలో శనివారం రోజు ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ పట్టణ అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనల విషయంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఈ లక్ష్మీ, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. రాయికల్ పట్టణంలో ప్రాధాన్యత ప్రకారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, వరదల సమయంలో పట్టణంలో వరద నీరుకు అవసరమైన ప్రత్యేక డ్రైనేజీలు నిర్మాణం, చౌరస్తాలలో సుందరీకరణ పనులు, పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికలు అభివృద్ధి, రాయికల్ పట్టణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర పనుల విషయంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.



## కమలాపూర్ లో గణేష్ లడ్డూ వేలం పాట 33,500/-లడ్డూ ను కైవసం చేసుకున్న నర్ర రేఖా బాలు

దేవరకొండ సెప్టెంబర్ 06 వార్త మిర్రర్ దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామంలో విఘ్నేశ్వర ఆలయం వద్ద టిపిసిసి మీడియా%డ% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర రేఖా బాలు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని లడ్డు వేలం పాట లో 33,500/- రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఆ లడ్డు యొక్క నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వర నవరాత్రుల కార్యక్రమాన్ని దిగ్విజయంగా, ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు, అలాగే స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు గ్రామ ప్రజలందరికీ ఇవ్వాలని కోరారు. వారితోపాటు కమిటీ సభ్యులు పల్లపు వెంకన్న, రేపని అనిల్, నర్రా కిరణ్, నర్ర కిషోర్, గండికోట ప్రసాద్, రేపని అభి, బోదాస్ రాములు, రేపని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ లో టీఎన్జీవోస్ సర్వసభ్య సమావేశం

దేవరకొండ సెప్టెంబర్ 06 వార్త మిర్రర్ :దేవరకొండ రెవెన్యూ డివిజన్ స్థాయి వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్, టీజేఏసీ చైర్మన్ నాగిళ్ళ మురళి వారి కార్యదర్శి జె .శేఖర్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రణ దేవ్, దేవరకొండ యూనిట్ అధ్యక్షురాలు రుణ దేవి, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కే.మనోజ్ ప్రదీప్, నల్గొండ టౌన్ అధ్యక్షులు ఏ. లక్ష్మయ్య, చండూర్ యూనిట్ అధ్యక్షులు లింగన్న పాల్గొని హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రెవెన్యూ డివిజన్ దేవరకొండ నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఇందులో భాగంగా అధ్యక్షులుగా శేఖర్ రెడ్డి, కార్యదర్శిగా హనుమంత్, వైస్ ప్రెసిడెంట్ గా బి. శోభన్, జాయింట్ సెక్రటరీగా బి. దిలీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా లోకేష్ మరియు మహిళా కార్యదర్శి గా లత మంగేష్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగస్తులందరూ విద్యార్థులను కాపాడుకుంటూ వారిని అన్ని విషయాలలో అందుబాటులో ఉండాలని వారికి రావాల్సిన పెండింగ్ బిల్స్ ను కూడా త్వరితగతిన క్లియర్ చేపిస్తామని వారికి నిరంతరం అండదండగా ఉంటానని మాట ఇచ్చారు, నూతనంగా ఎన్నికోబడిన కార్యవర్గానికి శుభాకాంశాలు తెలియజేశారు, ఇటి కార్యక్రమంలో నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమ్య సుధా, రమ్య శ్రీ , సోమేశ్వరి, సునీత, కమలా, విజయలక్ష్మి, రామకృష్ణ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ హిల్స్ కాలనీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూని రూ 1.61 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్న స్నేహ హైట్స్ అపార్ట్మెంట్ నివాసి కుంట్ల వెంకటరమణారెడ్డి

ఎల్బీనగర్, 6 సెప్టెంబర్: గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీ సంక్షే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి నవరాత్రులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం ఊరేగింపు నిర్వహించారు. శ్రీరామ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఉత్సాహ సమితి సభ్యులు లడ్డు వేలం పాటను నిర్వహించారు . పోటా పోటీగా జరిగిన లడ్డు వేలం పాటలో గణనాధుని లడ్డును స్నేహ హైట్స్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 502 లో నివాసం ఉంటున్న కుంట్ల వెంకట్ రెడ్డి లక్ష 61 వేలకు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డును కైవసం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని కుంట్ల వెంకటరమణ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## 30 లక్షలు పలికిన సాయి నగర్ యూత్ అసోసియేషన్ లడ్డు....






మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని సాయి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాథునికి వద్ద లడ్డూ వేలం పాటలో రూ.30 లక్షలకు కైవసం చేసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త మణికుమారి.. అయితే గత నాలుగు సంవత్సరాలుగా మణి కుమారి లడ్డూను దక్కించుకోవడం విశేషం అనంతరం కలశం వేల పాటలో రూ.3.25 లక్షలకు స్థానిక వ్యాపార వేత్త సత్యం యాదవ్ దక్కించుకున్నాడు.

## ఏ కంపెనీ షేర్లు కొంటే లాభం? రెండు కంపెనీల అమ్మకాలు, ఫ్యూచర్ ప్లాన్స్ ఇవే

భారతదేశం ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది, 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈవీ రంగంలో ఓలా, అథర్ ఎనర్జీ కంపెనీల పోటీ తీవ్రంగా ఉంది. ఈ రెండు కంపెనీల వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక పనితీరు, మార్కెట్ వాటా, భవిష్యత్తు అవకాశాలను ఈ వ్యాసం విశ్లేషిస్తుంది.భారతదేశ ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది. కేవలం %ఖీ%25లోనే 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (%జు2ఔ%) కూడా దానిలో తమను తాము స్థాపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విభాగం ప్రారంభ దశలో ఉంది. కానీ దాని వేగం విపరీతంగా పెరుగుతోంది. రేసులో ముందుకు సాగడానికి వంటి ప్రముఖ ఈవీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. మరి ఈ కంపెనీల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆలోచిస్తుంటే.. ఇద్దరిలో ఎవరి వృద్ధి ప్రణాళిక బలంగా ఉంది, ఎవరు మంచి రాబడిని ఇవ్వగలరు అనే విషయాలను తెలుసుకోండి..ఓఎల్ఏఓలా ఎలక్ట్రిక్ 2017లో ప్రారంభమైంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ సెల్ ఉత్పత్తి, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను తయారు చేస్తుంది. భారత్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యం. అందువల్ల కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల కోసం పూర్తి పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. కంపెనీ నిలువు ఏకీకరణ వ్యూహాన్ని అవలంభించింది, అంటే ఇది తయారీ నుండి కస్టమర్ డెలివరీ వరకు ప్రతిదీ నియంత్రిస్తుంది.కంపెనీ ప్రత్యేకతఓలా 4,000 కంటే ఎక్కువ టచ్‌పాయింట్లు, 3,200 కంపెనీ స్టోర్‌లతో డైరెక్ట్-టు-కస్టమర్ మోడల్‌ను అనుసరిస్తోంది. దీని ప్రధాన ఆదాయ వనరు ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాలు, కానీ కంపెనీ %వీశీజమూా%ం సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌లు (70 శాతం వ్యాప్తి, త్వరలో 80-85 శాతం ఉంటుందని అంచనా), విడిభాగాలు, ఉపకరణాలు, సేవలు, %ూా×% పథకం కింద ప్రభుత్వ ప్రోత్సాహకాల నుండి కూడా సంపాదిస్తోంది.వృద్ధి ప్రణాళికఈక్విటీ మాస్టర్స్ నివేదిక ప్రకారం.. ఓలా 26 లో 3.25-3.75 లక్షల వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో కొత్త రోడ్‌స్టర్ మోటార్‌సైకిల్ సిరీస్ 15-20 శాతం దోహదపడుతుంది. కంపెనీ స్కూటర్లను దాటి ముందుకు సాగుతోంది, గిగ్, గిగ్ం, %%, త్రీ-వీలర్ ప్లాట్‌ఫామ్‌లపై పనిచేస్తోంది. సర్వీస్ టర్నరౌండ్ సమయాన్ని 1 రోజుకు తీసుకురావడం, ఆటో విభాగంలో సానుకూల %జుదీ×ుణూా%ని సాధించడం లక్ష్యం. కంపెనీ టైర్-2, టైర్-3 నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తోంది.అథర్ ఎనర్జీ లిమిటెడ్ఇక ఏథర్ ఎనర్జీ గురించి మాట్లాడుకుంటే.. 2013లో ఈ కంపెనీని స్థాపించారు. ఇది స్మార్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్లు, బ్యాటరీ ప్యాక్‌లు, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఏథర్ ??గ్రిడ్), సాఫ్ట్‌వేర్‌లను డిజైన్ చేస్తుంది. అభివృద్ధి చేస్తుంది, ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ బ్యాటరీ ప్యాక్‌లు, ఏథర్‌స్టాక్ సాఫ్ట్‌వేర్‌లను స్వయంగా డిజైన్ చేస్తుంది, కానీ తయారీని అవుట్‌సోర్సింగ్ చేయడం ద్వారా మూలధన ఖర్చులను తక్కువగా ఉంచుతుంది.కంపెనీ బలంఏథర్ ఎనర్జీ ఆదాయంలో 90 శాతం ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాల నుండి (ప్రీమియం 450 సిరీస్, కుటుంబ-ఆధారిత రిజ్టా) వస్తుంది, అయితే 10 శాతం అధిక-మార్జిన్ ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌ల నుండి వస్తుంది. ఏప్రిల్ 2024లో ప్రారంభించబడిన రిజ్టా, నెలవారీ అమ్మకాలలో 60 శాతం వాటాను కలిగి ఉంది, దీనితో ఏథర్ జాతీయంగా నాల్గవ స్థానంలో, దక్షిణ భారతదేశంలో




మొదటి స్థానంలో నిలిచింది. ఇది సబ్‌స్క్రిప్షన్ ప్యాక్‌లలో ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్‌లు, రియల్-టైమ్ డయాగ్నస్టిక్స్, మొబైల్ ఇంటిగ్రేషన్‌ను అందించే %ూ్ప్రవతీ్ఖుఎ౧% సాఫ్ట్‌వేర్‌ను కలిగి ఉంది. ఇది మూలధన-సమర్థవంతమైన నమూనాపై పనిచేస్తుంది, ఇది అవుట్‌సోర్సింగ్ కారణంగా ఖర్చులను తగ్గిస్తుంది.వృద్ధి ప్రణాళిక మార్చి 2027 నాటికి ఛత్రపతి శంభాజీనగర్‌లోని దాని తయారీ యూనిట్‌ను సంవత్సరానికి 5 లక్షల యూనిట్లకు (1 మిలియన్‌కు విస్తరించవచ్చు) విస్తరిస్తుంది. ఇది %ఖూా% నిధుల నుండి రూ.750 కోట్లను %=డణ%లో పెట్టుబడి పెడుతుంది, దీనిలో 731 మంది ఉద్యోగులు (కార్మిక శక్తిలో 46 శాతం) పని చేస్తారు. దీనితో పాటు ఇది %జూా% ప్లాట్‌ఫామ్ (సరసమైన మోడల్‌లు), జెనిత్ ప్లాట్‌ఫామ్ (మోటార్ సైకిళ్లు)పై పనిచేస్తోంది. ఈ కంపెనీ భారత్, నేపాల్, శ్రీలంక అంతటా విస్తరించి ఉన్న 265 అనుభవ కేంద్రాల నుండి 375 కు విస్తరిస్తోంది. ఏథర్ గ్రిడ్ తన ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది, ఇప్పటివరకు 314 నగరాల్లో 3,562 టచ్‌పాయింట్‌లకు చేరుకుంది.ఆర్థిక ట్రాక్‌లో ఎవరు ముందున్నారు?ఓలా ఎలక్ట్రిక్: %ూ%1 స్కూటర్ డెలివరీలు పెరగడం వల్ల ఆదాయ వృద్ధి జరిగింది, కానీ పోటీ ధర, విలువ-ధర మోడళ్లకు మారడం వల్ల తగ్గింది. అయితే ప్రోత్సాహకాలు, బ్యాటరీ ఉత్పత్తి కారణంగా మార్జిన్లు మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఏథర్ ఎనర్జీ: , రిజ్టా లాంచ్ కారణంగా అమ్మకాలు పెరిగాయి. సబ్సిడీ స్థోమతను పెంచింది, కానీ సబ్సిడీ తగ్గింపు దాని ధరలను ప్రభావితం చేసింది. అయితే పంపిణీ నెట్‌వర్క్ విస్తరణ మార్కెట్ పరిధిని బలోపేతం చేసింది.స్టాక్స్ పనితీరు షేర్ల ప్రస్తుత ధర రూ.491. ఇది ఒక నెలలో 24 శాతానికి పైగా పెరిగింది. ఇది ఒక సంవత్సరంలో 50 శాతం వరకు రాబడిని ఇచ్చింది. షేర్ల ప్రస్తుత ధర రూ.59.90. ఇది ఒక నెలలో 45 శాతానికి పైగా పెరిగింది.

## దంత్ కాంతి నుంచి అలోవెరా జెల్ వరకు.. పతంజలి వ్యాపారం ఎంత పెద్దదో తెలుసా..?

పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ గత ఐదు సంవత్సరాలలో తన పెట్టుబడిదారులకు దాదాపు 72 శాతం రాబడిని ఇచ్చింది. ఈ కంపెనీ ప్రస్తుతం %ఖీవీజ+ (ఖీుర్-వీశీజఉఅస్త్ర జశీఅంబఎవతీ +శీసీం%) రంగంలో తన ఉనికిని క్రమంగా మరింత బలోపేతం చేసుకుంటోంది. దంత్ కాంతి నుంచి అలోవెరా జెల్ వరకు పతంజలి వ్యాపారం ఎలా విస్తరించింది.. ఆదాయం ఎంత పెరిగింది అనేది తెలుసుకోండి..దేశంలోని ప్రసిద్ధ %ఖీవీజ+% కంపెనీ పతంజలి వ్యాపారం దేశంలో నానాటికీ పెరుగుతోంది. బాబా రామ్‌దేవ్ కంపెనీ పతంజలి ఫుడ్స్ %వీవీజ% రంగంలో తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకుంది. ఈ కంపెనీ ప్రస్తుతం దంత్ కాంతి, అలోవెరా, వ్యవసాయ ఉత్పత్తులు.. అలాగే తినదగిన నూనెలో వ్యాపారం చేస్తుంది. ఈ కంపెనీ వ్యాపారం ఎన్ని కోట్ల విలువైనదో ఈ కథనంలో తెలుసుకోండి..పతంజలి ఫుడ్ లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతం షేర్ మార్కెట్లో లిస్ట్ చేయబడింది. ఈ కంపెనీ లిస్ట్ అయినప్పటి నుండి, ఇది పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఆర్జించింది. గత ఐదు సంవత్సరాల గురించి మనం మాట్లాడుకుంటే.. పతంజలి ఫుడ్ లిమిటెడ్ షేర్లు పెట్టుబడిదారులకు దాదాపు 72 శాతం గొప్ప రాబడిని ఇచ్చాయి. 5 సంవత్సరాల క్రితం కంపెనీ షేర్లు రూ.1040 వద్ద ఉండగా.. నేడు అది దాదాపు రూ.743.90 పెరిగి రూ.1,784కి చేరుకుంది.కంపెనీ వ్యాపారం..పతంజలి ఫుడ్ లిమిటెడ్ %ఖీవీజ+% రంగానికి చెందిన ప్రసిద్ధ కంపెనీలతో పోటీ పడుతోంది. గత ఐదు సంవత్సరాలలో ఇది మంచి వృద్ధిని సాధించింది. ఇది పెట్టుబడిదారులకు గొప్ప లాభాలను ఆర్జించింది. ప్రస్తుతం, %దీూజు%లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 64,758 కోట్లుగా ఉంది.పతంజలి ఆహార పదార్థాలలో తినదగిన నూనె ప్రత్యేకమైనది..2024 ఆర్థిక సంవత్సరంలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అత్యధిక ఆదాయం ఆర్జించింది.. అంటే దాదాపు 70% పెరిగింది.. తినదగిన నూనెల విభాగం నుంచి అత్యధికంగా వచ్చింది. కంపెనీ ఆహారం, ఇతర %ఖీవీజ+% ఉత్పత్తులు దాదాపు 30% ఆదాయ వాటాను కలిగి ఉన్నాయి. పతంజలి ఫుడ్స్ ఒక భారతీయ %ఖీవీజ+% కంపెనీ, ఇది భారతదేశంలో వినియోగదారు ఉత్పత్తులు.. తినదగిన నూనెలను తయారు చేస్తుంది. ప్రత్యేక విషయం ఏమిటంటే పతంజలి ఉత్పత్తులకు డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.. దీని కారణంగా కంపెనీ ఆదాయం.. లాభం కూడా వేగంగా పెరుగుతోంది.పతంజలి ఏయే ఉత్పత్తులను విక్రయిస్తుందంటే..పతంజలి ఆహార ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఆయుర్వేద ఔషధాలను విక్రయిస్తుంది. ఆహార ఉత్పత్తులలో నెయ్యి, పిండి, పప్పులు, నూడుల్స్, బిస్కెట్లు.. ఇప్పుడు గులాబ్ జామున్,



రసగుల్లా వంటి తీపి పదార్థాలు కూడా ఉన్నాయి. వ్యక్తిగత సంరక్షణలో షాంపూ, టూత్‌పేస్ట్, సబ్బు, నూనె మొదలైనవి ఉన్నాయి. దీనితో పాటు, పతంజలి ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తుంది.. వీటి గురించి కంపెనీ అనేక వ్యాధులను నయం చేయగలదని పేర్కొంది. పతంజలికి దేశవ్యాప్తంగా 47,000 కంటే ఎక్కువ రిటైల్ దుకాణాలు,